

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

19వ వసంతంలోకి ...

సోమవారం,1 డిశంబర్ 2025

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

8 పేజీలు


## అన్నవరం ఈవోకు
# దేవాదాయశాఖ షాక్



### నెయ్యి కొనుగోళ్లపై వివరణ కోరిన ఉన్నతాధికారులు

ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం సత్యనారాయణస్వామి దేవాలయంలో ప్రసాదం తయారీకి వినియోగించే నెయ్యి కొనుగోలు వ్యవహారం వివాదాస్పదమవుతోంది. అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి దేవస్థానం ఈవో కొనుగోలు నిబంధన ఉల్లంఘించారని ఆరోపణలు వెలుగులోకి రాగా తిరుపతి లోనూ ఇదే అంశంపై రాష్ట్రవ్యాప్తంగాసంచలనంగా మారి,అనేకమంది జైలుకు వెళ్ళే పరిస్థితి ఏర్పడగా, దానినుంచి గుణపాఠం నేర్చుకోని వైనం. భక్తుల మనో భావాలు దెబ్బతినే విధంగా స్వలాభం కోసం కొటేషన్‌తో నెయ్యి సరఫరాదారున్ని ఎంపిక చేయడం తీవ్రతప్పిదంగా దేవాదాయశాఖ ఉన్నత అధికారులు పరిగణిస్తున్నారు. నాణ్యమైన స్వచ్ఛమైన నెయ్యి సరఫరా దారున్ని ఈప్రాక్యూర్మెంట్ ద్వారా ఎంపిక చేయాలని దేవాదాయశాఖ కమిషనర్ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినప్పటికీ..ఆఆదేశాలను పక్కనపెట్టి స్వలాభం కోసం కొటేషన్ ద్వారా సరఫరాదారున్ని ఎంపిక చేసి లక్షల్లో అవినీతికి పాల్పడినట్లుగా ఉన్నతాధికారులు గుర్తించినట్లు విశ్వసినీయ సమాచారం.ఆది నుంచి ఈవో అవినీతి,కుటుంబ సభ్యుల అధిక జోక్యం,పరిపాలన దక్షిత లేకపోవడం, కొండపై అధిక ధరలతో భక్తులను దోచుకోవడం, అదేవిధంగా వ్రత పురోహితులు బహిరంగంగా బెదిరిస్తూ డబ్బులు అడగడం లాంటి వ్యవహారాల్లో ఈవో హస్తంపై వివాదాల్లో చిక్కుకుంటూనే ఉన్నారు. దీనిపై ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో సామాజిక హితం కోసం క్షేత్రస్థాయిలో పరిశీలనాత్మక కథనం..

**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :**

- ఈ-ప్రాక్యూర్మెంట్ ఉల్లంఘన
- స్వలాభం కోసమే కొటేషన్‌పై నెయ్యి సరఫరాదారుడి ఎంపిక
- కొటేషన్‌పై కొర్రి..కొనుగోలుపై ఈవో వివరణ ఇవ్వాలని నోటీసులు
- ఆది నుంచి వివాదాల్లో ఈవో
- కుటుంబ సభ్యుల అధిక జోక్యంతో నవ్వుల పాలవుతున్న ఈవో
- అన్నవరం కొండపై గాడి తప్పిన పరిపాలన
- ఆదివారం రథోత్సవంలోనూ ఈవో భార్య రథం లాగడంపై భక్తుల ఆవేదన



భక్తులు రథాన్ని తాకకుండా పోలీసుల నడుమ రక్షణగా తాళ్ళ వలయం..లోపల ఈవో భార్య రథం లాగుతూ

అన్నవరం దేవస్థానంలో ప్రసాదాల తయారీ కోసం ఉపయోగించే నెయ్యి కొనుగోలు విషయంలో రాష్ట్ర దేవాదాయ శాఖ ఉన్నత అధికారులు తీవ్ర ఆగ్రహం ఈవో సుబ్బారావుపై వ్యక్తం చేశారని తెలుస్తోంది.గతంలో ఈ-ప్రాక్యూర్మెంట్ పద్ధతిలో పారదర్శకంగా టెండర్లు పిలిచి నెయ్యి కొనుగోలు చేయాలని దేవాదాయ శాఖ ఆదేశాలు స్పష్టంగా జారీ చేసింది.అయితే ఈవో సుబ్బారావు ఆదేశాలను పక్కనపెట్టి, స్వలాభం కోసం అవినీతితో కొటేషన్ పద్ధతిలో విజయ కామ సంఘం డైరీల నుంచి కిలో నెయ్యిని రూ.590 చొప్పున కొనుగోలు చేస్తున్నారట. ఈ నిబంధనల ఉల్లంఘనపై అవినీతి పరిపాలనపై,కుటుంబ జోక్య వ్యవహారంపై, వ్రత పురోహితుల దోపిడీకి భుజం కాయడంపై పూర్తి వివరణ ఇవ్వాలని దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి కమిషనర్ ఈవోను ఆదేశించారని

- తరువాయి 2లో..

## సీఎం రిలీఫ్ ఫండ్
# చెక్కులు అందజేత

- చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు
- 62 మందికి రూ.38.68 లక్షల చెక్కుల పంపిణీ
- కూటమి అధికారంలోకి వచ్చాక 24దఫాలుగా రూ.5.06 కోట్ల చెక్కుల పంపిణీ



**రావులపాలెం,మేజర్‌న్యూస్ :** కూటమి అధికారంలోకి వచ్చాక సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందించడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు చేతికి ఎముక లేనట్లుగా దరఖాస్తు చేసుకున్నవారందరికీ అందిస్తున్నారని, ఇందుకు ఆయనకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు

- తరువాయి 2లో..

## పోచమ్మ అమ్మవారి దర్శనానికి వచ్చి...
# అంగుళూరు వద్ద రోడ్డు ప్రమాదం..ఒకరి మృతి

- మరొకరి పరిస్థితి విషమం..
  14 మందికి గాయాలు







**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో పోచమ్మ అమ్మవారి దర్శనానికి వచ్చిన ఒక యాత్రికుల వాహనం బోల్తా పడడంతో ఒకరుమృతి చెందగా మరో 15 మంది తీవ్రగాయాలపాలయ్యారు .పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు ప్రాంతానికి చెందిన 16మంది యాత్రికులు దేవీపట్నం మండలం పి.గొందూరు వద్ద మాతృశ్రీ గండిపోచమ్మ ఆలయం వద్దకు వచ్చి,అమ్మవారి దర్శనం చేసుకొని, భోజనాల అనంతరం తిరిగివారి స్వగ్రామానికి వెళుతుండగా ప్రమాదానికి గురిఅయ్యారు. వారు ప్రయాణంచేస్తున్న టాటామ్యాజిక్ వాహనం అంగులూరు వద్దలోయలోకి బోల్తాపడడంతో ప్రమాదం జరిగింది. ఈప్రమాదంలో సంఘటనా స్థలంలోనే సంఘటనా స్థలంలోని ఒకరు మృతి చెందగా మరో15మంది యాత్రికులు తీవ్ర గాయాలపాలయ్యారు. క్షతగాత్రులను వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం కొంతమందిని రాజమండ్రి ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు సమాచారం అందింది గాయపడిన వారిలో మరొకరి పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్టు సమాచారం అందింది. పోలవరం ప్రాజెక్ట్ సమీపంలోఈ ప్రమాదం జరిగింది. అంగులూరు-పోచమ్మ గండి రహదారిలో తరచూ ప్రమాదాలు జరగడంతో ప్రయాణికులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.పూర్తి వివరాలు అందాల్సి ఉంది. దేవీపట్నం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# అన్నవరం ఈవోకు దేవాదాయశాఖ షాక్







ఆలయ కార్యనిర్వహణాధికారి వి.సుబ్బారావు

మొదటిపేజి తరువాయి

సంబంధిత వర్గాల ద్వారా తెలుస్తోంది.

తిరుమల నెయ్యి వివాదం..ఇదే సమయంలో తిరుమల తిరుపతి దేవస్థానం నెయ్యి కొనుగోలు వ్యవహారం కూడా చర్చనీయాంశమైంది. ఇది తీవ్రంగా మారి అనేక మందిని అరెస్టు చేస్తూ అధికారులను సైతం నేరస్తులుగా నిర్ధారిస్తున్న పరిస్థితి...దీనినుంచి గుణపాఠం నేర్చుకోకుండా ఈ రకంగా అన్నవరంలో ఈవో సుబ్బారావు అవినీతికి పాల్పడడం కూడా రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారిందని భక్తులు చర్చిస్తున్నారు. పవిత్రమైన ప్రసాదం భక్తులకు ఎంతో ప్రీతి పదం. అటువంటి ప్రసాదంలో వాడేనెయ్యిని స్వచ్ఛమైనది నాణ్యమైనది కొనుగోలు చేయడం చాలాముఖ్యం.అయినప్పటికీ నిర్లక్ష్యంగా అన్నవరం ఈవో వ్యవహరించడం భక్తులు కూడా తీవ్రంగా పరిగణిస్తున్నారు. ఈ ఈవో వచ్చిన నాటి నుంచి భక్తులకు వేతలు ప్రారంభమయ్యాయి. వ్రత కిట్టు బ్లాక్‌లో కొనుక్కుంటున్నారు.అన్నిధరలు అక్రమంగా పెరిగిపోయాయి. దళారుల దందా పెరిగిపోయింది.అన్ని వర్గాలతో చేతులు కలిపి అవినీతికి ఈవో భుజం కాయడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

అన్నవరం సత్యదేవుని రథం సేవలో ఈవో భార్య అధికారికంగా పాల్గొనడం వివాదాస్పదం...అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి సుబ్బారావు భార్య అధికారికంగా రథం సేవలో పాల్గొనడం వివాదాస్పదంగా మారినట్లు తెలుస్తోంది.ఈసంఘటనపై భక్తులు ప్రతిపక్షాలు అసంత వ్యక్తం చేశాయి.దేవాలయ నిబంధనల ప్రకారం రథోత్సవం లేదా ఇతర ప్రధాన ఉత్సవాలలో స్వామివారి రథాన్ని కేవలం అర్చకులు, దేవస్థానం ఉద్యోగులు (పురుషులు) సాంప్రదాయం తెలిసినవారు మాత్రమే తాకాలి లేదా లాగాలి.కానీ ఈవో సుబ్బారావు ఆదివారం జరిగిన రథ సేవలో పాల్గొనకుండా..తన భార్యను రథం దగ్గరకు పంపి, ఆమె రథాన్ని లాగేలా ప్రోత్సహించారని, ఇది ఆగమ శాస్త్ర నియమాలకు విరుద్ధమని తీవ్ర ఆరోపణలు వచ్చాయి.ఈవో భార్య ప్రభుత్వ ఉద్యోగి కాదని, ఆమెకు రథోత్సవంలో పాల్గొనే అధికారిక హోదా లేదని, అయినప్పటికీ ఆమెకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడంపై భక్తులు తీవ్ర అభ్యంతరం తెలిపారు.ఇదిఆలయ సాంప్రదాయాలను ఉల్లంఘించడమేననే విమర్శలు వెల్లువెత్తాయి. ఇటువంటివి పునరావృతం కాకుండా,భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా జిల్లా కలెక్టర్ షాన్మోహన్ మోహన్ సగిలి పర్యవేక్షించాలని భక్తులు వినయంగా కోరుతున్నారు.

# మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి

**- డిసెంబరు 1వ తేదీన కలెక్టరేట్‌లో**
**పిజిఆర్ఎస్ జిల్లా వాసులు సద్వినియోగం చేసుకోవాలి**
**- జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం డిసెంబర్ 1న యధావిధిగా జరుగుతుందని, ఈ కార్యక్రమంలో దాఖలైన అర్జీల పురోగతి, తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

జిల్లా స్థాయిలో పీజీఆర్ఎస్ కార్యక్రమం డిసెంబర్ 1, సోమవారం ఉదయం 10 గంటల నుంచి 01 గంట వరకు కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో నిర్వహించబడుతుందన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం.ఎపి.జివోవి.ఇన్ వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు.ప్రజలు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొవాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు. జిల్లా ప్రజలు పీజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లాకలెక్టర్ షణ్మోహన్ సగలి కోరారు.

# కోరుకొండ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే బాలరాజు

**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్ :** జీలుగుమిల్లి గ్రామానికి చెందిన వర్తక వ్యాపారస్తులు ఆర్యవైశ్య సంఘం ప్రతినిధి కోరుకొండ రామకృష్ణ భార్య జయలక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం కోరు కొండ రామకృష్ణ నివాసానికి పోలవరం శాసనసభ్యులు బాలరాజు, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్ తో కలిసి వెళ్లి జయలక్ష్మి చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను కలసి పరామర్శించి ధైర్యం చెప్పారు.

ఇటువంటి సమయంలో ధైర్యంగా ఉండాలని కోరుకొండ రామకృష్ణను ఓదార్చరు. తామంతా అండగా ఉంటామని ఎమ్మెల్యే బాలరాజు ధైర్యం చెప్పారు. తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.వీరితోపాటు జనసేన మండల ప్రెసిడెంట్ పసుపులేటి రాము, కోరుకొండ సూరిబాబు, కోరుకొండ రంగబాబు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరంలో 150 మందికి పరీక్షలు

గండేపల్లి, మేజర్‌న్యూస్: గండేపల్లి మండలం పి.నాయకంపల్లిలో వైసిపి యువ నాయకులు మలిరెడ్డి పాపారావు గారు అధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో 150 మందికి పరీక్షలు నిర్వహించి, మందులు ఉచితంగా పంపిణీ చేశారు. గ్రామ ఎంపిపి స్కూల్లో పెద్దాపురం మరియు యల్లమిల్లి గ్రామంలో ఏర్పాటు చేయబడిన విక్టరీ డయాగ్నొస్టిక్ సహకారంతో ఏర్పాటు చేసిన ఈ వైద్య శిబిరంలో కాకినాడ మెడికవర్ వైద్యులు డాక్టర్ నందిపాటి ముఖేష్ గారు మరి. M.B.B.S General medicine మరియు మార్కెటింగ్ విజయకుమార్ గారు రోగులకు పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో గ్రామంలోని రోగులకు బీపీ, షుగర్, ఇసీజీ పరీక్షలు ఉచితంగా చేసి మందులు ఉచితంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో మలిరెడ్డి సురేష్ కుమార్,ఉండవల్లి సత్యనారాయణ,కదిలిండి శివ, పాపారావు యువసేన సభ్యులు, మెడికవర్ సిబ్బంది పాల్గొన్నారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

మొదటిపేజి తరువాయి

కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. రావులపాలెం క్యాంప్ కార్యాలయం వద్ద ఆదివారం జరిగిన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులపంపిణీ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరంగా మారిందని వ్యాఖ్యానించారు. మన ప్రభుత్వంలో ఇప్పటికే 24 దఫాలుగా రూ.5.06కోట్ల చెక్కులను పంపిణీ చేశామన్నారు.పేదలందరికీ న్యాయం చేస్తున్నామన్నారు. మరో 40 చెక్కులు మంజూరు అయినట్లు సీఎం కార్యాలయం నుంచి సందేశం వచ్చిందని త్వరలోనే వాటిని సైతం పంపిణీ చేస్తామన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు మన నియోజకవర్గంపై అభిమానంతో పంపిన దరఖాస్తులన్నీ ఆమోదిస్తున్నారని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం రిలీఫ్‌ఫండ్ అందుతుందని వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో భాగంగా ఆత్రేయపురంమండలానికి చెందిన12 మందికి రూ.8,73,709లు, రావులపాలెం మండలానికి చెందిన 19 మందికి రూ.10,86,616లు, కొత్తపేట మండలానికి చెందిన 17మందికి రూ.8,65,290లు, ఆలమూరు మండలానికి చెందిన 14 మందికి రూ.10,42,815లు, మూడు ఎల్వోసీలు,59మంది రీయింబర్స్‌మెంట్‌లతో మొత్తం62మందికి రూ.38,68,430ల విలువైన చెక్కులను ఆయన పంపిణీ చేశారు.

# జాతీయ బాస్కెట్‌బాల్ పోటీలకు కిరణ్



సామర్లకోట, మేజర్‌న్యూస్ : జాతీయస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలకు సామర్ల కోటకు చెందిన విద్యార్థి క్రీడాకారుడు చెక్కా కిరణ్‌రాజ్ ఎంపికయ్యాడు. ఇటీవల నూజివీడులో జరిగిన అంతర్ జిల్లాల స్కూల్ గేమ్స్ బాస్కెట్‌బాల్ అండర్ 17 పోటీలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జట్టులో ఉత్తమ ప్రతిభ కనబరిచాడు. జట్టు ద్వితీయ స్థానంలో నిలిచింది. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో రాజ్‌నంద గామ్‌లో జరిగే జాతీయస్థాయి పోటీలో పాల్గొననున్నాడు.

# పేకాట శిబిరంపై దాడి, నలుగురు పేకాటరాయుళ్లు అరెస్ట్



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** జగ్గపేట మండలం జై కొత్తూరు గ్రామంలో పేకాట శిబిరంపై జగ్గంపేట ఎస్ఐ రఘునందనరావు దాడి నిర్వహించారు.ఈ దాడిలో నలుగురిని అదుపులో తీసుకున్నామని ఎస్సై తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో కోడి పందాలు,గుండాటలు పేకాటలు, క్రికెట్ బెట్టింగులు, బొమ్మ బొరుసు,కోత బంతి లాంటి జూద క్రీడలు జరుగకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామన్నారు. అదుపులో తీసుకున్న వారి వద్ద నుండి రూ.5 వేల 200 స్వాధీనం, చేసుకొని కేసు నమోదు చేసామన్నారు.

# కామేశ్వరరావుకు విద్యుత్ ఉద్యోగుల ఘన నివాళి



కాకినాడ,మేజర్‌న్యూస్ : విద్యుత్ ఉద్యోగులు, కార్మికుల హక్కులు, అధికారాలు, ప్రయోజనాలు, సంక్షేమం కోసం జీవితాన్నే త్యాగం చేసిన మహనీయుడు ఎస్.ఏ.ఎస్.కామేశ్వరరావు అని విద్యుత్‌శాఖ డిఈ ఎన్.ఉదయ్ భాస్కర్ పేర్కొన్నారు.కాకినాడలో విద్యుత్‌శాఖ డీఈ కార్యాలయంలో విద్యుత్ ఉద్యోగులు,కార్మికుల ఉద్యమ నాయకుడు ఎస్.ఏ.ఎస్. కామేశ్వరరావు 52వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి విద్యుత్‌ఉద్యోగులసంఘం నాయకుడు కె.జాన్ వెస్లీ అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా విద్యుత్ శాఖ డిఈ ఎన్ ఉదయ్ భాస్కర్, విశిష్ట అతిథులుగా టౌన్-1 ఏడి వీరభద్రరావు, రూరల్ ఏడి మురళి తదితరులు పాల్గొని కామేశ్వరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యోగ,కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ విద్యుత్తు ఉద్యోగుల అభివృద్ధికై కామేశ్వరరావు చేసిన సేవలను కొనియాడారు.అనంతరం అతిథులు మాట్లాడుతూ కేవలం 35 ఏళ్ల జీవితకాలంలో తరతరాల విద్యుత్ ఉద్యోగుల శ్రేయస్సును, సంక్షేమాన్ని అందజేసిన ఘనత కామేశ్వరరావుదే అన్నారు. విద్యుత్తు ఉద్యోగుల ఐక్యతను చాటి చెప్పి వారి కోసం తన జీవితాన్ని అగ్నికి ఆహుతి చేసుకున్న కామేశ్వరరావు ఆశయాల సాధన దిశగా విద్యుత్ ఉద్యోగులు ముందుకు సాగాలన్నారు. దేశ చరిత్రలో ఏ ప్రభుత్వ రంగానికి దక్కని గౌరవాన్ని ఐక్యతను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎలక్ట్రికల్ బోర్డ్ ద్వారా చాటి చెప్పిన ఎస్.ఏ.ఎస్. కామేశ్వరరావు లాంటి ఉద్యమ పటిమ కలిగిన ఉద్యోగులు ఇక పుట్టరని పేర్కొన్నారు. అనంతరం పేదలకు దుప్పట్లు పంపిణీ చేసి,అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ ఉద్యోగుల సంఘం సెక్రటరీ పిల్లి నాగేంద్ర,ఎం.హరిబాబు, వీరబాబు, చలం,రమణ,జి.శ్రీనివాస్, రాజు,విద్యుత్‌శాఖ ఏఈ సునీల్ కుమార్, పెన్షనర్ల అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.నాగేశ్వరరావు,అన్ని అసోసియేషన్ల అధ్యక్ష, కార్యదర్శులు, విద్యుత్ శాఖ ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 2న డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాకు మంద కృష్ణ మాదిగ రాక



అమలాపురం, మేజర్ న్యూస్ : పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పర్యటన సందర్భంగా డిసెంబర్ 2వ తేదీన అమలాపురం ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గంపల సత్యప్రసాద్ మాదిగ గంపల దుర్గాప్రసాద్ మాదిగ లకుమారులు విజయ్, వినయ్ ల వివాహ రెసెప్షన్‌కు విచ్చేయుచున్నారు కాబట్టి ఉదయం 9 గంటలకు జిల్లాలో ఉన్న 7 నియోజకవర్గాల నుండి ఇంచార్జిలు బాధ్యతలను తీసుకుని ప్రతి మండలం నుండి 2 వాహనాలు తప్పనిసరిగా కార్యక్రమానికి వెళ్ళుటకు రావులపాలెం కోనసీమ ముఖ ద్వారం వద్దకు రావాలని, మంద కృష్ణ మాదిగ గారి పర్యటనను విజయవంతం చెయ్యాలని ఎం.ఆర్.పి.ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మర రాఘవ మాదిగ పిలుపునిచ్చారు. 2వ తేదీన మంద కృష్ణ మాదిగ పర్యటనకు జిల్లాలో ఉన్న ప్రతి ఒక్క ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ నాయకుడు ప్రతి ఒక్కరు కార్యక్రమం ను విజయవంతం చెయ్యాలని కోరుతూ తప్పనిసరిగా డ్రెస్ కోడ్ పాటించాలని అన్నారు. కొత్తపేట నియోజకవర్గంలో అన్ని గ్రామాల ఎం.ఆర్.పి.ఎస్ నాయకులు, కార్యకర్తలు అందరూ కదిలి రావాలని కోరారు.వివాహ కార్యక్రమం అయిన వెంటనే 3 జిల్లాల ముఖ్య నాయకులతో సమావేశం ఉంటుంది కాబట్టి అందరూ కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరువ్వాలని కోరారు.

# తోలేటి రామ్‌క్రిషన్ పుట్టినరోజు వేడుకలో పాల్గొన్న మురళీకృష్ణంరాజు




కాకినాడ/ప్రత్తిపాడు,మేజర్‌న్యూస్ : ప్రత్తిపాడు మండలం ప్రత్తిపాడు మురళిరాజు గెస్ట్ హౌస్ దగ్గర జరుగుచున్న ఒమ్మంగి గ్రామానికి చెందిన తోలేటి శేఖర్ కుమారుడు రామ్ క్రిషన్ మొదటి పుట్టినరోజు వేడు కకు ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు & నరసా పురం పార్లమెంటరీ పరిశీలకులు & ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణంరాజు హాజరై రామ్ క్రిషన్ తో కేక్ కటింగ్ చేయించి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి రామ్ క్రిషన్ ని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ముదునూరి సీతారామ రాజు, వైస్సా ర్సీపీ సీనియర్ నాయకులు గంట గంగబాబు, గంట లచ్చబాబు (బుజ్జి), నార్లంక వెంకన్నబాబు, మెత్తన వీరబాబు, ముమ్మిడి వీరబాబు, సుంకర తమ్మారావు, ఎంపిటీసీ నానిపల్లి చంటి, కోలా తాతబాబు, బొల్లు నాగే శ్వరరావు, జువ్వల దొరబాబు, పోకనాటి వెంకటేశ్వరరావు, నల్ల వెంక టేష్, కోలా సూరిబాబు,దోమలంకబాబ్జీ,ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## బీచ్ శుభ్రత కార్యక్రమంలో పాల్గొన్న 'ఆదిత్య' విద్యార్థినులు




కాకినాడ, మేజర్ న్యూస్ : స్థానిక సాంబమూర్తినగర్‌లో ఆదిత్య మహిళ డిగ్రీ మరియు పి.జి కళాశాల విద్యార్థినులు కాకినాడ బీచ్ శుభ్రత కార్యక్రమాన్ని విజయవంతగా నిర్వహించారు అని కళాశాల ప్రిన్సిపల్ కె.కరుణ తెలిపారు. ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ మరియు పి.జి కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డా॥ బి.యి.వి.ఎల్. నాయుడు మాట్లాడుతూ ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం పర్యావరణ పరిరక్షణ, సముద్రతీర ప్రాంతాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలను తగ్గించడం, ప్రజల్లో అవగాహన కల్పించడం అని తెలిపారు. ఆదిత్య మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ మాట్లాడుతూ బీచ్‌లో పేరుకుపోయిన ప్లాస్టిక్ బాటిళ్లు, కవర్లు, తినుబండారాల ప్యాకెట్లు వంటి మలినాలను మా విద్యార్థినులు సేకరించి శుభ్రపరిచారు. సముద్ర తీరాలను శుభ్రంగా ఉంచడం మన అందరి బాధ్యత అని తెలిపారు. ఆదిత్య మహిళ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ జి. నాగ శ్రీకాంత్ మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడుకోవాలంటే ప్రతి ఒక్కరు చొరవ తీసుకోవాలి. ఇలాంటి కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగాలని మా ఆకాంక్ష అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాంఆఫీసర్ ఎన్.శ్రీనువాసరావు, అసిస్టెంట్ ప్రోగ్రాం ఆఫీసర్ కె.నవ్య మరియు అధిక సంఖ్యలో ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు పాల్గొన్నారు.

# కార్యకర్తలే టీడీపీ బలం

- మృతుడి కుటుంబానికి సంజీవ్ చేతుల మీదుగా రూ.5 లక్షల భీమా చెక్ అందజేత



ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి నిజమైన బలం అని టీడీపీ యువనాయకుడు బండారు సంజీవ్ అన్నారు. ఆత్రేయపురం మండలం, పేరవరం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త కోట లక్ష్మణరావు ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందడంతో ఆదివారం మృతుడి కుటుంబ సభ్యులును కలిసి తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. కార్యకర్త కుటుంబానికి అండగా నిలుస్తూ, మృతుడి భార్య విజయ లక్ష్మీకి యువ నాయకుడు బండారు సంజీవ్ రూ.5 లక్షల ఇన్సూరెన్స్ చెక్కును గ్రామంలోని వారి స్వగృహంలో అందజేశారు ఈ సందర్భంగా బండారు సంజీవ్ మాట్లాడుతూ టీడీపీ బలోపేతానికి కృషి చేసే కార్యకర్తలే పార్టీకి నిజమైన బలం అన్నారు. వారి కష్టం, నిబద్ధతను తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ మరవదు అని అన్నారు. పార్టీ తరపున ప్రతి కార్యకర్తకు అండగా, తోడుగా నిలబడటం మా కర్తవ్యంగా భావిస్తున్నాం అని అన్నారు. ఆయన కుటుంబానికి పార్టీ తరపున అన్ని విధాలా సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఆయన వెంట మండల టిడిపి అధ్యక్షులు కూనం పూడి రామకృష్ణంరాజు, రాష్ట్ర టిఎన్‌టియుసి కార్యనిర్వాహక కార్యదర్శి ముల్లపూడి భాస్కరరావు, బీసీ నాయకులు చిటికెన సత్యనారాయణ, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com

మీరు చందాదారులుగా చేరాలనుకుంటున్నారా..
సకాలంలో పేపరు అందడం లేదా...
సంప్రదించండి సెల్ : 9989800678

అతి తక్కువ ఖర్చుతో పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, ప్రారంభోత్సవం, శ్రద్ధాంజలి, పేరు మార్పు, లీగల్ ప్రకటనలకు, మీ కార్యక్రమాలకు సంబంధించిన వార్తలు ఏవైనా సరే
సంప్రదించండి. సెల్ : 9032209779

# జిల్లా బీసీ ఉద్యోగుల సంఘం నూతన కమిటీ సభ్యులు ఎమ్మెల్యేతో భేటీ





**- ఉద్యోగుల సమస్యలపై చర్చ**

**కాకినాడ జిల్లా బీసీ ఉద్యోగుల నూతన సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుత్తుల వీరబ్రహ్మాం ఆధ్వర్యంలో ఆదివారం కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబును కలిశారు. ఈ సందర్భంగా ఉద్యోగుల సమస్యలపై చర్చ జరిగింది. అనంతరంనూతన కమిటీ సభ్యులను పేరుపేరునా ఎమ్మెల్యేకు పరిచయం చేశారు.**

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** బీసీఉద్యోగుల సంక్షేమసంఘం రాష్ట్ర అధ్యక్షులు గుత్తుల వీరబ్రహ్మాం ఆధ్వర్యంలో కాకినాడ జిల్లా బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని కాకినాడ నగర శాసనసభ్యులు వనమాడి వెంకటేశ్వరరావు కార్యాలయంలో ఆదివారం పరిచయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వాసంశెట్టి కామేశ్వర రావు, ప్రధాన కార్యదర్శి జోగా రామకృష్ణ, కాకినాడ నగర అధ్యక్షులు కడలి నాగరాజులను శాసనసభ్యులు ప్రత్యేకంగా అభినందించడమైనది .ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు మాట్లాడుతూ మీ ఉద్యోగుల సంఘానికి ఏ విధమైన సహాయ సహకారాలైన ఎల్లప్పుడూ అందిస్తానని సభాపూర్వకంగా హామీ ఇవ్వడమయినది. రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని జిల్లాలలో బీసీ ఉద్యోగుల సంఘాన్ని బలోపేతం చేయడమైనది. రాష్ట్రంలో 26 జిల్లాలలో ప్రతిష్టమైన జిల్లా కమిటీలను ఏర్పాటు చేయడమైనది.

డిసెంబర్ 20న జరగబోయే బీసీ ఉద్యోగుల మహాసభకు అధిక సంఖ్యలో రాష్ట్రంలో ఉన్న బిసి ఉద్యోగులందరూ పాల్గొంటారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యులు అద్దంకి వెంకన్నబాబు, గంటి రాధాకృష్ణ, వాసంశెట్టి చక్రపాణి, కాకినాడ నగర వర్కింగ్ ప్రెసిడెంట్ సంగాడిరాజసింహవర్మ, ఉపాధ్యక్షు లు రాపర్తి శ్రీనివాస్, డి.ఏడుకొండలు, చిట్టిబాబు, ఈగల శ్రీను, వనుము శ్రీనివాస్, మల్లాడి గంగాధర్ వర్మ, వాసంశెట్టి కృష్ణమూర్తి, నరసిం హమూర్తి, ములంపాకశ్రీనివాసరావు, కోలాటి అచ్యుత రామరాజు, సీరం సత్యనారాయణ, నాగిడి కనకారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి సిద్ధమైన వైద్యం ఆయుర్వేదం



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ప్రకృతి సిద్ధమైన ఆయుర్వేదం వ్యాధి నిరోధక శక్తిని పెంచడమే గాక ఎలాంటి దుష్ప్రభావాలు లేకుండా చేస్తుందని ప్రముఖ ఆయుర్వేద వైద్యురాలు రమ్య పేర్కొన్నారు. స్థానిక బోటు క్లబ్ ఉద్యానవనంలో చంద్ర మెడికల్ కేర్ సౌజన్యంతో వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానవుని మనుగ డలో ఆయుర్వేదం మమేకమై ఉందని దానిని వినియోగించుకుంటే మంచి ఆరోగ్యం మన సొంతమవుతుందన్నారు. మన చుట్టూ పెరిగే మొక్కలు అన్నింటిలో ఔషధ గుణాలు ఉన్నాయని వాటిపై అవగాహన పెంచుకోవాలని తెలిపారు. అనంతరం డాక్టర్ రమ్య వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ సంఘ అధ్యక్షులు అడబాల రత్న ప్రసాద్, కార్యదర్శి డాక్టర్ దాసరి శ్రీధర్, కె.శ్రీరామరాజు, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి ముఠా ఆగడాలను అరికట్టాలి

**- పెంచలయ్యను హత్య చేసినవారిని కఠినంగా శిక్షించాలి**

**- ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నా**




**పెద్దాపురం రూరల్,మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో పెచ్చురిల్లు పోతున్న గంజాయి ముఠాఆగడాలను అరికట్టాలని, సిపిఎం కార్యకర్త, ప్రజా కళాకారుడు పెంచలయ్యను హత్య చేసినవారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్‌చేస్తూ పెద్దాపురం మెయిన్‌రోడ్‌లోని వినాయకుని గుడి సెంటర్‌లో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు నీలపాల సూరిబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో విచ్చలవిడిగా గంజాయి ముఠాలు స్వైరవిహారం చేస్తున్నాయని, దీనిలో భాగంగా నెల్లూరు జిల్లాలో యువతను మత్తు మాఫియా నుండి కాపాడడం కోసం ప్రయత్నించిన పెంచలయ్యను పథకం ప్రకారం హత్య చేశారని, ఇలాంటి దాడులు మంచిది కాదని, ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నెల్లూరు జిల్లా దూబగుంటలోనే సారా వ్యతిరేక ఉద్యమం ప్రారంభమై రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమించే విధంగా చేసిందని, ఇప్పుడు గంజాయి, మత్తు పదార్ధాలకు వ్యతిరేకంగా ఉద్యమం ప్రారంభం కానుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి మండల కార్యదర్శి రొంగల వీర్రాజు, ఐద్వా నాయకురాలు కూనిరెడ్డి అరుణ, డివైఎఫ్ఐ నాయకులు యాసలపు రమేష్, ప్రైవేటు ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు చింతల సత్యనారాయణ, వడ్డి సత్యనారాయణ, కేదారి నాగు, కూనిరెడ్డి అప్పన్న, నెక్కల నరసింహమూర్తి, డి.సత్యవతి, సిఐటియు నాయకులు చల్లా స్నేహలత, రొంగల సుబ్బలక్ష్మీ, సిరపురపు శ్రీనివాస్, నీలం శ్రీను, పలువురు పాల్గొన్నారు.

# వెంకన్న ఆలయం భక్తజన శోభితం

**- అన్నదాన పథకానికి లక్ష విరాళం**





**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి ఆలయం ఆదివారం భక్త జనంతో శోభిల్లింది. ఏడువారాల నోము నోచుకుని అష్టోత్తర పూజలు చేసుకునే భక్తులతో ఆలయ ప్రాంగణమంతా గోవింద నామస్మరణతో ప్రతిధ్వనించింది నిత్యం ఆలయం వద్ద 108, 104 సేవలు భక్తులకు అందిస్తున్నారు. నిత్య అన్నదాన పథకానికి బెంగుళూరు జేపీ నగర్‌కు చెందిన పీసపాటి సూర్య నరసింహ శ్రీనివాస్, సత్య సూర్య పూర్ణిమ దంపతులు, కుటుంబ సభ్యులు రూ.1,00,116 లు విరాళంగా అందించారు. వీరికి ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామి చరిత్ర గురించి వివరించారు. దాతలకు చైర్మన్ ముదునూరి వెంకటరాజు, ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు స్వామివారి చిత్రపటాన్ని అందించారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి






**- రాష్ట్ర టీడీపీ చెరుకూరి సాయిరాం**

**అమలాపురం,మేజర్‌న్యూస్ :** క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయని అమలాపురం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి చెరుకూరు సాయిరాం చెప్పారు. ఆదివారం అమలాపురం ఆక్వా ప్రొఫెషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ లీగ్ సీజన్ 8 నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యగా విచ్చేసిన చెరుకూరి సాయిరాం మాట్లాడారు. తొలుత గ్రూప్ సీ అండ్ గ్రూప్ డితో జరిగిన ఫైనల్ మ్యాచ్లో గ్రూప్ సి జట్టు విజయం సాధించింది.అమలాపురం ఆక్వా ప్రొఫెషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ లీగ్ పోటీలు అమలాపురం బాలయోగి స్టేడియంలో గత రెండు రోజుల నుంచి జరుగుతున్నాయి. దీనిలో కోనసీమలోని పలు మండలాల నుండి 20 టీములు పాల్గొనగా ఆదివారం జరిగిన ఫైనల్‌లో సి,డి జట్టులకు జరిగిన తుది పోరులో సి జట్టు విజయాన్ని అందుకుంది. వీరికి చెరుకూరి సాయిరాం చేతుల మీదుగా కప్పును అందజేశారు. అనంతరం పలువురు ఆక్వా సంఘ నాయకులు మాట్లాడుతూ నిత్యం చెరువులు వద్ద, ఫీడ్ షాపుల వద్ద బిజీ బిజీగా ఉండే ఆక్వా ఉద్యోగులకు, సిబ్బందికి ఇది కొంతవరకు ఉపశమనాన్నిస్తుందని పలువురు పేర్కొన్నారు.

ఈక్రీడలతో మానసికంగా, ఉత్తేజంగా ఉండేందుకు ఉపయోగపడ్డాయని తెలిపారు.ఈకార్యక్రమంలో కోనసీమఆక్వా అసోసియేషన్ నాయకులు దుర్గరాజు, అవినాష్, గుబ్బలరాజా, అమలాపురం ఆక్వా అసోసియేషన్ అధ్యక్షులు రత్నం రాజు, శ్రీహరి, వెంకటేశ్వరరావు, రవి కిరణ్, గోపాలం, నవీన్ పాల్గొన్నారు. ఈ క్రికెట్‌ను తిలకించేందుకు అధిక సంఖ్యలో యువకులు తదితరులు పాల్గొన్నారు.

# రూ.87,800 మిగులు బడ్జెట్‌తో ఆమోదం

**- పెద్దాపురం మండల పరిషత్ సమావేశం**



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండల పరిషత్ బడ్జెట్ సమావేశం ఆదివారం ఎంపిపి పెంకే సత్యవతి అధ్యక్షతన ఎంపిడిఓ కార్యాలయంలో నిర్వహించారు. ఎంపిడిఓ కె.వి.సూర్య నారాయణ మాట్లాడుతూ 2025-26 మరియు సాధారణ బడ్జెట్ 2026-27 ప్రవేశపెట్టారు. సాధారణ బడ్జెట్ 2026-27 మొత్తం అంచనా ఆదాయం 93,31,80,400/-లుగా మొత్తం అం చనా వ్యయాలు రూ.93,30,92,600/-లు చూపడమైనది. మిగులు బడ్జెట్‌గా రూ.87,800లు చూపించియున్నారు. ఈ సర్వసభ్య సమా వేశం నందు ముందుగా వివిధ శాఖల అధికారులతో రివ్యూ నిర్వహి ంచి తదుపరి మండల పరిషత్ సాధారణ బడ్జెట్ 2026-27 మరి యు సవరణ బడ్జెట్ 2025-26 సభలో ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సమావేశంలో డిప్యూటి ఎంపిడిఓ శేఖర్‌రెడ్డి, కార్యాలయ ఏఓ సత్యనారాయణమూర్తి, పంచాయతీ సెక్రటరీలు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చుండ్రు శ్రీ వరప్రకాష్ సేవలు చిరస్మరణీయం

**– ఆయన కుటుంబానికి పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుంది**
**– సంతాప సభలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్**



**మండపేట, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీకి విశేష సేవలు అందించిన నాయకుడు, మండపేట మాజీ మున్సిపల్ చైర్మన్ చుండ్రు శ్రీ వరప్రసాద్ సేవలు చిరస్మరణీయమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. ఇటీవల అకాల మరణం చెందిన వరప్రకాష్ సంతాప సభ మండపేటలోని రైస్ మిల్ అసోసియేషన్ భవన్లో ఆదివారం స్థానిక శాసనసభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ టిడిపి కు, మండపేట వాసులకు చుండ్రు వరప్రకాష్ చేసిన సేవలు ప్రతి ఒక్కరి మదిలో గుర్తుండిపోతాయన్నారు. ఒక మనిషి ఎంతకాలం బ్రతకామన్నది కాదు..ఎలా బ్రతకామన్నది, ఎంతమంది మనసులో చోటు సంపాదించుకున్నాం.. సమాజానికి ఏం చేశాం అన్నది ముఖ్యమన్నారు.

నమ్ముకున్న వారికి కొండంత అండగా నిలబడే మంచి నాయకుడిని కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. మండపేట మాజీ మున్సిపల్ చైర్మన్ గా, తణుకు నియోజకవర్గ పరిశీలకులుగా ఎంతో సమర్థవంతంగా పనిచేశారని సభలో గుర్తు చేశారు. అలాంటి వ్యక్తి మన మధ్య ఇక లేరంటే నమ్మకం కలగటం లేదన్నారు. చుండ్రు వరప్రసాద్ కుటుంబానికి పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అందరివాడుగా, స్నేహపూర్వకమైన కలుపుగోలు తనంతో తలలో నాలుకలా మెలిగిన మంచి మనిషి శ్రీవరప్రకాష్ అన్నారు. శాసనసభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, బండారు సత్యానందరావులు మాట్లాడుతూ వర ప్రకాష్ రాజకీయ జీవితకాలంలో మచ్చలేని మహారాజులాగా పరిపాలన దక్షత, విలువలతో కూడిన రాజకీయాలతో తనదైన శైలితో ప్రజల గుండెల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించారని స్మరించుకున్నారు. ఐదేళ్లు ప్రత్యక్ష రాజకీయాల్లో ఉన్నా ఎలాంటి విమర్శలు లేకుండా పని చేశారన్నారు. ప్రతిపక్షాలు సైతం వర ప్రకాష్ మున్సిపల్ చైర్ పర్సన్గా ఉన్న 2014 నుంచి 2019 వరకు ఆయనపై ఒక్క విమర్శకు కూడా తావులేకుండా నిబద్ధతతో నడుచుకున్నారన్నారు.ఆయన ఐదేళ్ల పరిపాలనలో స్థానిక ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు సహకారంతో పట్టణాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టించారన్నారు. రాజకీయాల్లో అజాత శత్రువుగా గుర్తింపు దక్కించుకున్నారన్నారు. ఆయన కుటుంబానికి తెలుగుదేశం పార్టీ తోడుగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నివారణ పై సైకిల్ ర్యాలీలో పాల్గొన్న ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థులు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాల జాతీయ సేవా పథకం విద్యార్థులు మాదకద్రవ్యాల వ్యతిరేకతపై కాకినాడ పోలీస్ శాఖ నిర్వహించిన " డ్రగ్స్ వద్దు బ్రో " సైకిల్ ర్యాలీలో పాల్గొన్నట్లు ఆది త్య డిగ్రీ మరియు పి.జి కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఈ.వి .ఎల్ నాయుడు తెలియజేశారు. కాకినాడ జిల్లా ఈగల్ టీం ఆధ్వర్యంలో కాకినాడ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నియంత్రణపై అవగాహన సైకిల్ ర్యాలీ జరిగింది. సర్పవరం జంక్షన్ నుండి భానుగుడి వరకు జరిగిన ఈ ర్యాలీలో ఆదిత్య డిగ్రీ విద్యార్థులు పాల్గొన్నారు. భానుగుడి కూడలి వద్ద మానవహారాన్ని ఏర్పాటు చేసి ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడారు. వ్యసనాలకు బానిస కాకూడదని, దేశ ప్రగతికి నాంది పలకాలని, విద్యార్థులు లక్ష్యసాధనకే కృషి చేస్తూ తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని అన్నారు. విద్యార్థి యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాల ని పిలుపునిచ్చారు. కొత్త వారితో పరిచయాలు వద్దని, ఏదైనా ఆశ చూపించే వారిని అసలు నమ్మవద్దు అని, తల్లిదండ్రులే ప్రధానమని పిలుపునిచ్చారు. మత్తు పదార్థాల కేసులకు సంబంధించినటువంటి శిక్షలను, 1972 టోల్ ఫ్రీ నెంబర్ యొక్క ప్రాధాన్యతను తెలిపారు. యువతే లక్ష్యంగా మత్తు పదార్థాల వాడకం జరుగుతుందని విద్యార్థుల అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు.మత్తు పదార్థాల వాడకం చాప కింద నీళ్లు వ్యాపిస్తుందని, వ్యక్తిగతంగానే కాకుండా కుటుంబ పరంగా ఇబ్బంది పడాల్సి వస్తుందని కనుక ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. విద్యార్థి తమ లక్ష్యాలను ఎన్నటికీ వదలకూడదని ఉన్నత ఉద్యోగాలను సాధించాలని అన్నారు. అనంతరం మాదకద్రవీణ వ్యతిరేకతపై ప్రతిజ్ఞ చేపించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి టీ తేజేశ్వర రావును, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను పోలీసు అధికారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ఎస్ఎస్ విభాగాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎన్ శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ ఎన్. సుగుణా రెడ్డి, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు అభినందించారు.

## డిసెంబర్ 1 సోమవారం యధాతధంగా జిల్లాలో 'మీకోసం' - ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**– కలెక్టర్ కీర్తి చేకూరి**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు డిసెంబర్ 1వ తేదీ సోమవారం రోజున జిల్లా కలెక్టరేట్, డివిజన్, మున్సిపల్, మండల, గ్రామ/వార్డు సచివాలయ స్థాయిల్లో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక – మీకోసం కార్యక్రమం" యథావిధిగా నిర్వహించనున్నట్లు కలెక్టర్ కీర్తి చేకూరి ఆదివారం ప్రకటనలో తెలిపారు. ఈ వేదిక ద్వారా ప్రజల అర్జీలను స్వీకరించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవడం ప్రధాన లక్ష్యమని కలెక్టర్ తెలిపారు. అర్జీదారులు తమ వినతిపత్రాలను ముందుగానే ఆన్‌లైన్‌లో Meekosam.ap.gov.in ద్వారా నమోదు చేసుకోవచ్చుని చెప్పారు. అలాగే, అర్జీల స్థితి తెలుసుకోవడానికి పౌరులు 1100 నంబర్‌కు కాల్ చేసి వివరాలు పొందవచ్చని తెలిపారు. కార్యక్రమం విజయవంతం కావడానికి జిల్లా, డివిజన్, మండల, గ్రామ స్థాయిల్లో అన్ని విభాగాలు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. రాత సహాయకుల ఏర్పాటు, రిసెప్షన్ డెస్క్, జిల్లా – మున్సిపల్ – మండల స్థాయి అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు. వికలాంగులకు అనుకూల సౌకర్యాలు, తాగునీరు వంటి వసతులు సిద్ధం చేయాలని, సిఎమ్‌వో రిపోర్టులు సమయానికి పంపాలని జిల్లా మీకోసం నోడల్ అధికారి మరియు జిల్లా రెవెన్యూ అధికారికి ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారని పేర్కొన్నారు. అలాగే, పౌర సేవలు మరింత మెరుగుపడేం దుకు వాట్సాప్ గవర్నెన్స్ నంబర్ 95523 00009 సేవలు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ తెలియజేశారు.

## శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు అన్నదానం - పాల్గొన్న భక్తులు



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు ఆదివారం దేవస్థాన అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మి ఆధ్వర్యంలో అమ్మవారి దర్శనానికి సుదూర ప్రాంతాల నుండి వచ్చు భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని, అన్నప్రసాదం స్వీకరించారు. వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, శంకర శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్ కుమార్, సిబ్బంది వెంకటరమణ, క్రాంతివీర్, గౌరి, వరహాలు, లోవ, శివ తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్‌కి వ్యతిరేకంగా పోలీసులు సైకిల్ ర్యాలీ



**పెద్దాపురం,మేజర్‌న్యూస్ :** కాకినాడ జిల్లా ఎస్పి జి.బిందుమాధవ్ ఆదేశాల మేరకు పెద్దాపురం, సామర్లకోట పోలీసులు ఆదివారం డ్రగ్స్‌కి వ్యతిరేకంగా సైకిల్ ర్యాలీ డిఎస్పి డి.శ్రీహరిరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ర్యాలీ పెద్దాపురం గుర్రాల సెంటర్ నుంచి ప్రారంభమై సామర్లకోట ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం వరకు కొనసాగింది. దీనిలో భాగంగా యువత డ్రగ్స్, మత్తు పదార్థాలు తీసుకోవడం వలన వారి భవిష్యత్ అంధకారంలోకి వెళుతుందని, తద్వారా దేశం అన్నిరకాలుగా నష్టపోతుందని, ఈ విషయాన్ని ప్రజలకు, యువతకు అవగాహన కల్పించేందుకు ఈ అవగాహన సైకిల్ ర్యాలీ నిర్వహించినట్లు డిఎస్పి డి.శ్రీహరిరాజు తెలిపారు. ఈ ర్యాలీలో ప్లకార్డులు చేతపట్టి పోలీసులు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం, సామర్లకోట సిఐలు విజయశంకర్, కృష్ణభగవాన్, ఎస్సైలు మౌనిక, మూర్తి, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా అంతరాయం

**పెరవలి, మేజర్ న్యూస్ :** డిసెంబర్ 1 వ తేదీ సోమవారం 33/11 కేవి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో కల 11కెవి పెరవలి ఫీడర్ పై ఆర్డిఎస్ఎస్ పనులలో భాగంగా ఉదయం 07:00 గంటల నుండి 11:00 గంటలవరకు పెరవలి గ్రామములో విద్యుత్ సరఫరా నిలిచి పోవును. కావున గృహవిద్యుత్ వినియోగదారులు సహకరించ వలసినదిగా ఎన్.నారాయణ అప్పారావుఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆపరేషన్ వారు కోరుతున్నారు.

## మెడికల్ కళాశాలల ప్రైవేటికరణకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** వైసిపి పార్టీ అధినేత జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పెద్దాపురం నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి దవులూరి దొరబాబు సూచనల మేరకు ఆదివారం పెద్దాపురం మండలంలోని వడ్లమూరు, జి.రాగంపేట శివారు గ్రామాలలో మండల వైస్ ఎంపిపి కంటే ప్రభావతి, వైసిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ కంటే వీర్రాఘవరావుల ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఏజెన్సీలో అక్రమ మెటల్ క్వారీ వ్యవహారం

- గ్రామ బహిష్కరణ కేసు పక్కదోవ
- న్యాయం చేయాలని ఎస్పీకు బాధితులు వినతి



**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** నల్లరాయి క్వారీల వలన తమ ఇళ్లు పాడవుతున్నాయని రంపచోడవరం ఐటీడీఏ పిఓ కు ఫిర్యాదు చేసినందుకు తమ కుటుంబాన్ని గ్రామం నుంచి వెలివేశారని రంపచోడవరం పోలీస్ స్టేషన్లో, ఐటీడీఏ పిఓ, జిల్లా కలెక్టర్ పిజిఆర్ఎస్ లో ఫిర్యాదు చేయగా దానిపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా గ్రామ బహిష్కరణ కేసును పోలీసులు తప్పుదోవ పట్టించారని రంపచోడవరం మండలం దిరిసనపల్లి గ్రామానికి చెందిన బాధితులు బల్లెం గంగాభవానీ కుటుంబం ఆదివారం ఆవేదన వ్యక్తంచేసారు. ఈసమస్యపై నవంబర్ 17వ తేదీన ఫిర్యాదు చేయగా,17,18,19 మూడు రోజులు పాటు తమ గ్రామంలోని పెద్దమనుషులు మీటింగులు పేరుతో తమను నానా దుర్భాశలాడటం, బెదిరించడం చేస్తూ, 19వ తేదీన గ్రామం నుంచి వెలివేయడం జరిగిందని, గ్రామానికి రూ.20,000 కట్టాలని బెదిరించడం జరిగిందని, ఇదే విషయంపై రంపచోడవరం పోలీస్ స్టేషన్, ఐటిడిఏ పిఓ, కలెక్టర్ కు ఫిర్యాదు చేయడం జరిగిందని, అయితే ఫిర్యాదు చేసిన వెంటనే గ్రామ బహిష్కరణ అంశంపై చర్యలు తీసుకోకుండా అధికారులు నిర్లక్ష్యం చేశారని వారు ఆవేదన వ్యక్తంచేసారు. దీనిపై మళ్లీ 24వ తేదీన ఐటిడిఏ పిఓకు ఫిర్యాదు చేయగా 24వ తేదీ సాయంత్రం నాలుగు గంటల సమయంలో మైనింగ్ ఏడి రంపచోడవరం ఎమ్మార్వో కొంతమంది అధికారులు గ్రామానికి వచ్చిక్వారీ వల్ల నష్టపోతున్న తమ ఇళ్లను పరిశీలించడం జరిగిందని తెలిపారు. అధికారులు కేవలం క్వారీ వల్ల జరుగుతున్న నష్టం గురించి పరిశీలించడం కోసం మాత్రమేవచ్చామని స్పష్టంగా చెప్పారన్నారు. అంతేకాక గ్రామస్తులను రెచ్చగొట్టి తమపై దాడి చేయించారని, దీనిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామన్నారు. అయితే పోలీసులు కక్షపూరితంగా దాడికి గురైన తమపై కేసులు కట్టడం బాధాకరమైన విషయమని వారు ఆవేదన వ్యక్తంచేసారు. గ్రామ బహిష్కరణ కేసు గురించి రంపచోడవరం పోలీసులను అడగగా అటువంటిదేమీ లేదని, ఆ కేసు లేదని దాటి వేయడం జరిగిందన్నారు. మరుసటి రోజు డీఎస్పీ కార్యాలయానికి పిలిపించి గ్రామ బహిష్కరణ కేసుకు సంబంధించి స్టేట్మెంట్స్ తీసుకోవడం జరిగిందని, ఆ సమయంలో స్టేట్మెంట్ తీసుకున్న పోలీస్ అధికారి ఇక మీకు డిఎస్పీ కార్యాలయంతో పని ఉండదు, మీ కేసు పోలీస్ స్టేషన్లో చూసుకుంటారని, మీ గ్రామానికి డిఎస్పీ వస్తారని చెప్పారన్నారు. కానీ డిఎస్పీ కార్యాలయం వారు ఎస్పీ పాడేరు వారికి గ్రామ బహిష్కరణ జరగలేదని, ఎమ్మార్వో, మైనింగ్ ఏడి వెళ్ళి విచారణ జరిపారని, కాబట్టి గ్రామ బహిష్కరణకు ప్రత్యేక కేసు అవసరం లేదని, గొడవలు పడినందుకు ఇరువర్గాలపై కేసులు నమోదు చేసి ఉన్నామని నివేదిక ఇవ్వడం జరిగిందన్నారు. ఈ నివేదికను తాము వ్యతిరేకిస్తున్నామని, గ్రామ బహిష్కరణ జరగడం వాస్తవమని, పోలీసులు ఈ కేసును తప్పుదోవ పట్టించడానికి ఈవిధంగా వ్యవహరిస్తున్నారని, గ్రామ బహిష్కరణ చేసిన రోజు పోలీసులు చర్యలు తీసుకొని ఉంటే తమపై ఎటువంటి దాడులు జరిగి ఉండేవి కాదని వారు ఆవేదన వ్యక్తంచేసారు. కక్షపూరితంగా మైనింగ్ మాఫియా, ఎమ్మార్వో, మైనింగ్ ఏడి తమపై దాడి చేయించారని, దాడి చేయడానికి పోలీసులు పరోక్ష సహకారం ఉన్నట్టు వారు ఆరోపించారు. కావున ప్రత్యేక అధికారిని నియమించి గ్రామ బహిష్కరణ కేసు విచారణ చేయాలని బాధితులు జిల్లా ఎస్పీ ను కోరారు. అలాగే తమకు అండగా నిలిచినవారిపై దాడులు చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా తమపై బనాయించిన అక్రమ కేసులు ఎత్తివేయాలని వారు విజ్ఞప్తి చేసారు.

# HIV పరీక్ష చేయించుకోండి - సమాచారం పొందండి - సురక్షితంగా ఉండండి



**రాజమహేంద్రవరం,మేజర్ న్యూస్ :** ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని డిసెంబర్ 1,2025న తూర్పు గోదావరి జిల్లా ~~~~~జూ ఆధ్వర్యంలోఅవగాహన కార్యక్రమాలు నిర్వహించను న్నట్లు జిల్లా లెప్రసి అధికారి డా.ఎన్.వసుందర తెలిపారు. HIV పరీక్ష చేయించుకోండి –సమాచారం పొందండి – సురక్షితంగా ఉండండి"అనేథీమ్‌తో ఉదయం9:00గంటలకు రాజమహేంద్ర వరం"జంక్షన్ నుండి ప్రభుత్వ అటానమస్ కళాశాల వరకు ర్యాలీ నిర్వహించబడుతుంది. అనంతరం ఉదయం 10:00 గంటలకు ప్రభుత్వ అటానమస్ కళాశాల సెమినార్ హాల్‌లో అవగాహన సమావేశం జరుగుతుంది. ఈకార్యక్రమానికి తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కలెక్టర్ కీర్తి చేకూరి ముఖ్య అతిథిగా హాజరవ్వనున్నారు.

# ఏపీలో సినిమా, పర్యాటక రంగాల అభివృద్ధిపై మంత్రి కందుల దుర్గేష్ ప్రత్యేక దృష్టి

- డిసెంబర్ 1,2 తేదీల్లో ముంబయిలో జరిగే 'సీఐఐ బిగ్ పిక్చర్ సమ్మిట్
- 2025'లో పాల్గొననున్న మంత్రి
- ఫిల్మ్, టూరిజం రంగాల్లో పెట్టుబడులకు ఉన్న అవకాశాలపై కీలకోపన్యాసం చేసి పెట్టుబడులను ఆహ్వానించనున్న మంత్రి దుర్గేష్



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్‌ను సినిమా షూటింగ్‌లకు, పర్యాటకానికి ప్రధాన కేంద్రంగా మార్చడమే లక్ష్యంగా రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ అడుగులు వేస్తున్నారు. ఇందులో భాగంగా "ది ఏఐ ఎరా –బ్రిడ్జింగ్ క్రియేటివిటీ అండ్ కామర్స్" థీమ్ తో డిసెంబర్ 1, 2 తేదీల్లో ముంబయి జుహూలోని జేడబ్ల్యూ మారియట్ హోటల్ లో జరగనున్న ప్రతిష్టాత్మక 'సీఐఐ బిగ్ పిక్చర్ సమ్మిట్ – 2025' లో పాల్గొనేందుకు ఆయన ఆదివారం రాజమహేంద్రవరం ఎయిర్ పోర్ట్ నుండి బయలుదేరారు.కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సీఐఐ)సభ్యులు, దేశ విదేశాలకు చెందిన మీడియా, ఎంటర్టైన్మెంట్ రంగ ప్రముఖులు, అంతర్జాతీయ పెట్టుబడిదారులు పాల్గొనే ఈ ప్రతిష్టాత్మక సమ్మిట్ లో ఏపీలో సినిమా పరిశ్రమను బలోపేతం చేయడానికి ప్రభుత్వం రూపొందిస్తున్న కొత్త 'ఫిల్మ్ టూరిజం పాలసీ' గురించి మంత్రి దుర్గేష్ వివరించనున్నారు. రాష్ట్రంలో అంతర్జాతీయ స్థాయి ఫిల్మ్ స్టూడియోలు, డబ్బింగ్ థియేటర్లు మరియు పోస్ట్–ప్రొడక్షన్ యూనిట్ల ఏర్పాటు ఆవశ్యకతను తెలిపి పెట్టుబడిదారులను ఆహ్వానించనున్నారు. అంతేగాక పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చే వారికి ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలు,రాయితీలను వివరించి వారికి భరోసా కల్పించనున్నారు. సినిమాల ద్వారా పర్యాటక రంగాన్ని ఎలా అభివృద్ధి చేయవచ్చో మంత్రి దుర్గేష్ ప్రసంగించనున్నారు. ఏపీలోని చారిత్రక కట్టడాలు, ప్రకృతి అందాలను వెండితెరపై చూపించడం ద్వారా రాష్ట్రానికి అంతర్జాతీయ గుర్తింపు తేవచ్చని ఆయన పేర్కొన్నారు. అదే విధంగా భారతీయ మీడియా మరియు ఎంటర్టైన్మెంట్ రంగాన్ని 100 బిలియన్ల స్థాయికి చేర్చడంలో ఏపీ తన వంతు సహకారం అందిస్తుందని, రాష్ట్రాన్ని సృజనాత్మక రంగానికి కేంద్రంగా మారుస్తూ 'ఆంధ్రా వ్యాలీ'గా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని మంత్రి కందుల దుర్గేష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

## సతి గృహాలలో విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం, సత్ప్రవర్తన, కెరీర్ గైడెన్స్‌పై ప్రత్యేక శిక్షణ



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశాల మేరకు, ఆదివారం రాజమహేంద్రవరం పరిధి లోని వివిధ సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం, సత్ప్రవర్తన, కెరీర్ గైడెన్స్ వంటి కీలక అంశాలపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఆదివారం సాయంత్రం స్థానిక ఆర్ట్స్ కళాశాల సమీపంలో సంక్షేమ వసతి గృహాలలో ఈ కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. జిల్లాలోని విద్యార్థుల సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా తీసుకుని, ప్రసిద్ధ వైద్యులు, నిపుణులను ఆహ్వానించి, వారు తమ అనుభవాలను, మార్గదర్శక సూత్రాలను విద్యార్థులతో పంచుకున్నారు. ఈ శిక్షణ కార్యక్రమాల ముఖ్య ఉద్దేశ్యం విద్యార్థుల్లో ఆత్మ విశ్వాసం పెంపొందించడం, సంస్కార వంతమైన ప్రవర్తనను అలవర్చడం, భవిష్యత్తు లక్ష్యాలపట్ల స్పష్టత కల్పించడం, మరియు ఉన్నత విద్య – ఉద్యోగ అవకాశాలపై అవగాహన పెంచడం ముఖ్య ఉద్దేశ్యం అని అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కిమ్స్ ఆసుపత్రి ప్రతినిధి డాక్టర్ కె. సుబ్రహ్మణ్యం వై–జంక్షన్ హాస్టల్స్ సముదాయాన్ని సందర్శించి, విద్యార్థులతో ముఖాముఖిగా చర్చిస్తూ ఈ సందర్భంగా మార్గనిర్దేశం అందించారు. ఈ కార్యక్రమంలో ఏబిసి డబ్ల్యూవో ముత్యాల సుబ్బారావు, హెచ్‌డబ్ల్యూవో లు అబ్దుల్ సుకూర్, వై.శ్రీనివాస్, కె. సుందరమ్మ, వైద్యులు, అధ్యాపకులు, వసతి గృహాల సిబ్బంది, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలపై సమాచారం ఇవ్వండి

- ఎస్ఐ శివ నాగబాబు
- డ్రగ్స్ వద్దు బ్రో, సైకిల్ తొక్కండి బ్రో ర్యాలీ





**గండేపల్లి, మేజర్ న్యూస్ :** గ్రామాలలోని ఎక్కడైనా అసాంఘిక కార్య కలాపాల నిర్వహణ ఉన్నట్లు తెలిసిన వారు తమకు సమాచారం ఇచ్చిన యెడల చర్యలు తీసుకుంటామని గండేపల్లి ఎస్సై శివ నాగబాబు అన్నారు. డ్రగ్స్ వద్దు బ్రో, సైకిల్ తొక్కు బ్రో అను కార్యక్రమంలో భాగంగా ఆదివారం గండేపల్లి పోలీస్ స్టేషన్ నుండి సింగరంపాలెం రోడ్ లో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి వరకు సైకిల్ ర్యాలీపై డ్రగ్స్ వద్దు బ్రో సైకిల్ తొక్కు బ్రో అనే నినాసాలతో రహంగా సైకిల్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై శివ నాగబాబు మాట్లాడుతూ గ్రామాలలో ఆసాంఘిక కార్యకలాపాలు పేకాట, గుండాట ఆటల వంటితో పాటు కుట్టింగా గంజాయి మారకద్రవ్యాలు అమ్మేవారు కానీ, కునే వారు గాని ఎవరైనా ఉన్నట్లు తెలిసిన యెడల అటువంటి వ్యక్తు లు పై స్థానిక పోలీసులకు 112,1972 టోల్ ఫ్రీ నెంబర్లకు ఫోన్ చేసి తెలుపవలసిందిగా విన్నవించారు. తెలిపిన వారి వివరములు గోపింగా ఉంచబడతాయని అన్నారు. అంతేకాకు ఒడా మారకద్రవ్యాలు వాడకం ద్వారా అనారోగ్యాల పాలు అవుతారని ప్రతి మనిషి ఆరోగ్యంగా ఉండేందుకు ఉదయం సైకిల్ తొక్కడం, వాకింగ్, యోగ వంటివి అలవాటు చేసుకోవాలని కోరారు. ముఖ్యంగా యువత అసాంఘిక కార్యకలాపాల బాటన పడద్దని తద్వారా ఆరోగ్యం పాడవడంతోపాటు జైలు పాలు కాక తప్పదని హెచ్చరించారు. తప్పనిసరిగా ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా గుర్తించి అసాంఘిక కార్యకలాపాల నివారణకు పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యా పరిరక్షణకు ఐక్య ఉద్యమాలు

**– ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు పి.రామ్మోహన్**






**పిఠాపురం, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ విద్యా పరిరక్షణకు ఐక్య ఉద్యమాలు చేయాలని రాష్ట్ర అధ్యక్షుడు పి.రామ్మోహన్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) 30వ మహాసభల సందర్భంగా రెండో రోజు ఆదివారం ప్రతినిధుల సభ స్థానిక రథాల పేటలోని అంబే డ్కర్ మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్లో నిర్వహించారు. ప్రతినిధుల సభ ప్రారంభ సూచికగా... స్వాతంత్ర్యం, ప్రజా స్వామ్యం, సోషలిజం ఆశయాలతో కూడిన జెండాన్ని ఎగురవేశారు. అనంతరం స్వాతంత్ర పోరాట వీరులు భగత్ సింగ్, అల్లూరి సీతారామరాజు, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు పి. రామ్మోహన్ మాట్లాడుతూ... కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా వ్యతిరేక విధానాలను వేగంగా అమలు అమలు చేస్తున్నాయని, వాటికి వ్యతిరేఖంగా విద్యార్థులు పోరాడాలని పిలుపు నిచ్చారు. పీజీ విద్యార్థులకు గుదిబండగా ఉన్న జీవో నెంబర్ 77ను తక్షణమే రద్దు చేయాలని, రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న రూ. 6400/- కోట్ల రూపాయల ఫీజ్ రియంబర్స్మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ఉన్న 9 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని కనీస సౌకర్యాలు లేక విద్యార్థుల సమస్యల వలయంలో చదువులు సాగిస్తున్నారని, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం, గొల్లప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు నూతన భవనాలు తక్షణం నిర్మించాలని, యు. కొత్తపల్లి మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలన్నారు. పీజీ కళాశాల లేక విద్యార్థులు పీజీ చేసేందుకు దూర ప్రాంతాలకు వెళ్ళవలసి వస్తుందని, తక్షణం డిప్యూటీ సీఎం స్పందించి నియోజక వర్గంలో ప్రభుత్వ పీజీ కళాశాల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. సమయానికి అనుగుణంగా విద్యార్థుల కోసం ప్రత్యేక బస్సులను నడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష కార్యవర్గ సభ్యులు జి. శ్రీకాంత్, సిహెచ్. సాహిత్, అమృత, లోవరాజు, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షురాలు జి. చిన్ని, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గంగ సూరిబాబు, సిద్దు, జయరాం, సంతోష్, తేజశ్రీ, విపిన్, మణికంఠ, నాని, తేజ, వరహాలు తదితరులు పాల్గొన్నారు.

# పాదగయా క్షేత్రాన్ని దర్శించిన అడిట్ శాఖ ఆర్డిటి బి.ఆర్.క్రాంతి కుమారి



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** రీజినల్ డెప్యూటీ డైరెక్టర్, స్టేట్ ఆడిట్ డిపార్ట్మెంట్ బి.ఆర్.క్రాంతి కుమారి పిఠాపురం పాదగయా క్షేత్రాన్ని సందర్శించారు. ఆలయ అసిస్టెంట్ కమీషనర్ & ఈవో కాట్నం జగన్మోహన్ శ్రీనివాస్ వారిని సాదరంగా ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.పదవ శక్తిపీఠం శ్రీపురుహూతికా అమ్మవారిని ,శ్రీకుక్కుటేశ్వర స్వామివారిని, శ్రీరాజరాజేశ్వరి అమ్మవారిని,శ్రీదత్తాత్రేయ స్వామివారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ పండితులు పాదగయా క్షేత్ర విశిష్టతను వారికి వివరించారు.

అనంతరం ఈవో వారిని శ్రీ స్వామి వారి శేషవస్త్రములతో సత్కరించి, చిత్రపటాలు, ప్రసాదములను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పండితులు వింజమూరి సుబ్రహ్మణ్య శర్మ, అల్లంరాజు చంద్రమౌళి, అర్చకులు, ఆడిటర్స్ భ్రమరాంబ, విజయదుర్గ, నందిని,లత,ఝాన్సీ, సత్యనారాయణ, దేవస్థానం సూపరింటెండెంట్ బొల్లం వీరభద్రరావు, రెడ్నం ప్రసాద్, టెంపుల్ ఇన్స్పెక్టర్ కొప్పిశెట్టి దత్తాత్రేయ మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# చైతన్య విద్యా సంస్థల ఆధ్వర్యంలో ప్రపంచ తెలుగు మహా సభలు





**– చైర్మన్ సత్యనారాయణ రాజు**

**అమలాపురం, మేజర్ న్యూస్ :** చైతన్య విద్యా సంస్థల ఆధ్వర్యంలో 3వ ప్రపంచ తెలుగు మహా సభలను 28 ఫిబ్రవరి 2026 మరియు 01 మార్చ్ 2026 తేదీలలో అమలాపురంలోని కిమ్స్ వైద్య కళాశాల వేదికగా నిర్వహిస్తున్నట్లు చైతన్య మరియు కిమ్స్ విద్యా సంస్థల స్థాపకులు మరియు అధినేత కె.వి.వి.సత్యనారాయణ రాజు (చైతన్య రాజు) మరియు కిమ్స్ ఎం.డి. రవి కిరణ్ వర్మ తెలిపారు. కిమ్స్ వైద్య కళాశాలలో ఈ నెల 30వ తేదీ, ఆదివారం ఆయన 3వ ప్రపంచ తెలుగు మహాసభల సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన అనేక మంది ప్రజా ప్రతినిధులు, పుర ప్రముఖులు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, తెలుగు పండితులు,పాత్రికేయులు మరియు తెలుగు భాషాభిమానుల సమక్షంలో అమలాపురం ఎం.ఎల్.ఏ.అయితాబత్తులఆనందరావు, ముమ్మిడి వరం ఎం.ఎల్.ఏ.దాట్లబుచ్చిబాబు,ఎం.ఎల్.సి.లు కుడిపూడి సూర్య నారాయణ మరియు బొమ్మి ఇజ్రాయెల్, మెట్ల రమణబాబు, అల్లాడి సోంబాబుచేతుల మీదుగా కె.వి.వి.సత్యనారాయణ రాజు3వ ప్రపంచ తెలుగు మహా సభల గోడ పత్రికను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమం అనంతరం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ గత రెండు ప్రపంచ తెలుగు మహాసభలను రాజమహేంద్రవరంలో ఘనంగా నిర్వహించామని, వాటికి తెలుగు ప్రజల నుండి వచ్చిన విశేష స్పందన, ఆదరణలతో చాలా సంతోషం కలిగిందని, ఈ 3వ ప్రపంచ తెలుగు మహా సభలను కూడా మరింత ఘనంగా అమలాపురం కిమ్స్ ప్రాంగణంలో, అనేక మంది పండితుల, ప్రజా ప్రతినిధుల, పుర ప్రముఖుల మరియు భాషాభిమానుల సహాయ సహకారాలతో నిర్వహిస్తామని చైతన్య రాజు తెలిపారు. అనేక మంది కవులు, సాహితీవేత్తలు, కళాకారులు మరియు రాజకీయ ప్రముఖులను ఈ కార్యక్రమాలకు ఆహ్వానిస్తున్నామని, విద్యా సాహితీ సమావేశాలు జరుగుతాయని, మరియు తెలుగు భాష వికాసానికి పాటుపడిన అనేక మంది ప్రముఖ పండితులను మరియు కళాకారులను సన్మానించడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఈ మహాసభలలో విద్యార్థులకు తెలుగు భాష ప్రావీణ్యంలో అనేక అంశాలలో పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేయడం ద్వారా చిన్నారులలో తెలుగు భాషాభిమానాన్ని పెంపొందించి భావితరాలకు తెలుగు భాష తియ్యదనాన్ని అందించి తెలుగు భాషాభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.

ఈ సమావేశంలో ఇసకపట్ల రఘు బాబు, పి.విజయ లక్ష్మి, బోనం సత్తిబాబు, కిమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ పి.సుబ్బారావు, వైస్ ప్రెసిడెంట్ మోహన రాజు, స్థానిక ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, పుర ప్రముఖులు మరియు అనేక మంది తెలుగు భాషాభిమానులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో ప్రతి జన సైనికుడు పని చేయాలి

**– జనసేన ఆధ్వర్యంలో...**
**ఆరు వేల మందికి ఉచిత దంత వైద్యం**
**– డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు)**



**పిఠాపురం,మేజర్న్యూస్ :** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్ ప్రజాసేవా స్ఫూర్తికితో... జనసైనికులు, వీర మహిళలు పనిచేయాలని డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) అన్నారు. స్థానిక రెడ్డి రాజా కళ్యాణ మండపంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న ఉచిత దంత వైద్య శిబిరం ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ... వరుసగా మూడు రోజులపాటు జరిగిన ఈ క్యాంపు ద్వారా..6000 మందికి పైగా ఉచితంగా దంత వైద్యం అందించి, పరికరాలను ఉచితంగా సంతోషించదగ్గ విషయమని అన్నారు. మన నాయకుడు పవన్ కళ్యాణ్ ను ఆదర్శంగా తీసుకొని... నిజాయితీ సేవా దృక్పథంతో ప్రజల పట్ల ఉన్న ప్రేమను మనసులో నింపుకొని ప్రతి ఒక్కరు ఆయన అడుగు జాడల్లో నడవాలని ఆయన తెలిపారు. భవిష్యత్తులో ఎలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని చేపట్టాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. జి.యస్.ఎల్ హాస్పిటల్స్ చైర్మన్ డా.గన్ని భాస్కర్ రావు, మరియు నియో విద్యా సంస్థలు, కాకినాడ కలెక్టరేట్, పిఠాపురం పాడా, పీ4, రెడ్ క్రాస్, ఎన్ఎస్ఎస్ మరియు షీ ఫౌండేషన్ సంయుక్తంగా... పిఠాపురంలో ఎప్పుడూ చూడని స్థాయిలో ఇంత పెద్ద మెగా డెంటల్ క్యాంపును ఏర్పాటు చేయడం నిజంగా అభినందనీ యమని, అరుదైన సేవ అని అన్నారు.ఈ కార్యక్రమం ఏర్పాటు చేసిన పిఠాపురం జనసేన వీర మహిళలను అభినందించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.

## సైకిల్ ర్యాలీ నిర్వహించిన జగ్గంపేట పోలీసులు




**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** నియోజకవర్గ కేంద్రమైన జగ్గంపేటలో జగ్గంపేట పోలీస్ సైకిల్ ర్యాలీ, నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా డ్రగ్స్ వద్దు బ్రో ప్రతిజ్ఞ చేశారు. ఫిట్ ఇండియా కార్యక్రమం జగ్గంపేట సిఐ వై ఆర్ కె శ్రీనివాస్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా సిఐ వై ఆర్ కె శ్రీనివాస్ మాట్లాడుతూ డ్రగ్స్ వద్దు బ్రో సైకిల్ తొక్కు బ్రో అనే నినాదంతో తమ ప్రాంతాల్లో ఉన్నటువంటి చాలామంది యువత ఎటువంటి గంజాయి వినియోగించకుండా చూసుకునే బాధ్యత తమపై ఉందని అదేవిధంగా గంజాయి పండించడం , అమ్మడం, కొనడం, రవాణా చేయడం వలన చట్టరీత్యా కఠినమైన శిక్షలు పడతాయని వారి ప్రాంతాల్లో ప్రజలందరికి తెలియజేయాలనారు. ఈ కార్యక్రమములో మత్తు పదార్థాల వాడకంతో కలిగే శారీరక, మానసిక సమస్యలను వివరిం చారు. స్కూల్స్, కాలేజీల పరిసర ప్రాంతాలలో ఏదైనా డ్రగ్స్ మరియు మత్తు పదార్థాలకు సంబంధిత సమాచారం వున్న ఎడల ఈగల్ సెల్ టోల్ ఫ్రీ నంబర్ 1972 నెంబర్ కు తెలియ చేయాలని, సమాచారం తెలిపిన వారి యొక్క వివరాలను గోప్య ంగా ఉంచడం జరుగుతుందని తెలియజేశారు. అదేవిధంగా ఎం డి పి ఎస్ చట్టం ప్రకారం డ్రగ్స్ కలిగి ఉన్నా, విక్రయిం చినా లేదా వాడినా కఠినమైన శిక్షలు విధించబడతా యనారు. 10 నుండి 20 ఏళ్ల జైలు శిక్షతో పాటు లక్షల రూపాయల జరిమానా పడే అవకాశం ఉందని స్పష్టంగా తెలియజేసి అందరిచేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట ఎస్సై టి రఘునాధరావు, ఏఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్ మాణిక్యం, పోలీస్ సిబ్బంది, స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.